క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
15 ANNIVERSARY
హైదరాబాద్
20-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 267
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా
# తేనీటి విందు

సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు

హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్

ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

**పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు.**

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు.

2లో

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి



ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు

ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి

గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

**రాజన్నసిరిసిల్ల, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా

# వికారాబాద్ జిల్లాలో దారుణం

- కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు
- ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నం కోసం వేధింపులు
- దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు



## 41మంది మావోయిస్టుల
# లొంగుబాటు

డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్

- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు


- మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం



## రాష్ట్ర అభివృద్ధితో
# జగన్‌కు ఎదురుదెబ్బలు

పిపిపి విధానంపై కోటి సంతకాల పేర డ్రామా

కూటమి ఎంపిలో సిఎం చంద్రబాబు వ్యాఖ్య



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్ కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైకాపాకు దొరికింది. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదు. కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారు. కానీ.. అది కూడా ఫెయిల్ అయ్యింది. దిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం దిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో

- మిగతా 2వ పేజీలో

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

దైవదూషణ పేరుతో హిందే యువకుడి దారుణ హత్య

సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్

**ఢాకా, (క్రైమ్ మిర్రర్):** బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో

2లో

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

- చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత

**భద్రాద్రి కొత్తగూడెం, (క్రైమ్ మిర్రర్):** పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.



# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ

సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం



తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.


## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు



(మొదటి పేజీ తరువాయి)

ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టా÷-గ్గ÷ట్ చేస్తూ దాడులకు పాల్పడుతు న్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## వికారాబాద్ జిల్లాలో దారుణం


**వికారాబాద్,(క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తాజాగా ఈ కిరాతకానికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలతో పాటు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. కొద్దిరోజులుగా కట్నం కోసం వారు వేధింపులకు గురిచేశారు. వారం రోజుల క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆ తర్వాత మరోసారి అనూషతో గొడవపడ్డాడు. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో అనూష అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అనూష మృతిచెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి


ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## రాష్ట్ర అభివృద్ధితో జగన్‌కు ఎదురుదెబ్బలు

ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరముందని చెప్పారు.ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కూటమి ఎంపీలతోనూ సీఎం సమావేశమయ్యారు. కూటమి ఎంపీలకు ఏపీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కువ ఎదురుదెబ్బలే తగులుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంకా బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



# యశోద హాస్పిటల్[హాస్పిటల్ సోమాజిగూడ] లో అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జరీ విజయవంతం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ సర్జికల్ ఆంకాలజీ %డ% అడ్వాన్సుడ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద ( యశోద హాస్పిటల్ సోమాజిగూడ ) మాట్లాడుతూ ఖమ్మం పోలిశెట్టి గూడెం ప్రాంతానికి చెందిన రమేష్ వయసు 44 సంవత్సరాలు . గొంతు నొప్పితో మాట్లాడలేకపోవడం , మింగ లేకపోవడం జరిగింది . ఇలాంటి పరిస్థితుల్లో యశోద హాస్పిటల్ ను సంప్రదించగా ప్రొవాక్సి ప్రాస్టసిస్ ద్వారా పరీక్షించగా పేషెంట్ రమేష్ కు గొంతు దగ్గర పెద్ద ట్యూమర్ వచ్చిందని దానిని స్వర పేటిక క్యాన్సర్ గా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు . ఇలాంటివి ప్రపంచంలో అరుదుగా వస్తాయని అన్నారు . వీటికి అరుదైన శాస్త్ర చికిత్స అందించవచ్చని తెలిపారు . కొత్త టెక్నాలజీని ఉపయోగించి కృత్రిమ స్వర పేటికను తయారు చేయవచ్చు . దానిని గొంతు స్వర పేటిక దగ్గర ఒక హోలు పెట్టి దాని ద్వారా ఈ కృత్రిమ స్వర పేటికను పంపించి ఇంపోర్టెడ్ తో సర్జరీ చేయడంవల్ల స్వరం వస్తుంది . ఆ తర్వాత కి తినవచ్చు , మాట్లాడవచ్చు . ఇది ఒక మిరాకిల్ గా భావించవచ్చు . చెడు అలవాటులకు దూరంగా ఉండాలి . క్యాన్సర్ కి చికిత్స ఉంది జీవన కాలం పొడిగించవచ్చు అని అన్నారు . గతంలో కోదాడ వాసి సతీష్ అనే పేషెంట్ కు నాలుక దగ్గర క్యాన్సర్ వచ్చింది . అతనికి నాలుగు సంవత్సరాల క్రితం నాలుక భాగం దగ్గర సర్జరీ సమయంలో అవసరమైన బాగానీ తొలగించి కొత్త ప్లాస్టిక్ సర్జరీ ద్వారా అతికించడం జరిగింది . ఇంకా రేడియేషన్ కూడా అయింది . అతను తినడం మాట్లాడడం చాలా బాగా చేయగలుగుతున్నారు . యశోద హాస్పిటల్ లో రొమ్ము పునర్నిర్మాణం ( పునః నిర్మాణం ) రోబోటిక్స్ రేడియేషన్ థెరపీ ఐఎంఆర్ఐ ఎం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి థెరపీ ఐ జి ఆర్ ఐ మెడికల్ అంకాలజీ కీ యో థెరపీ లాంటివి అత్యుత్తమ అరుదైన శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు క్యాన్సర్ అవగాహన కొరకు (వి యామ్ అన్ స్టాపబుల్ టుగెదర్ వి కెన్) అనే బుక్ ను ప్రింట్ చేయడం జరిగిందని దీనిలో పేషెంట్ మోటివేషన్ స్టోరీలు జనరల్ అవేర్ నెసి ముందు జాగ్రత్తలు న్యూట్రిషన్ వివిధ రకాల పేషెంట్లకు ఉపయోగపడే విషయాలను రూపొందించడం జరిగిందని అన్నారు . ఈ బుక్ ను పేషెంట్ ఫ్యామిలీకి అందించారు . ఈ కార్యక్రమంలో %వీతీ% శ్రీధర్రావు మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ మరియు పేషెంట్ భార్య పాల్గొన్నారు .

# పని హక్కు పాలకుల దయ మీద ఆధారపడి ఉండాలన..?

- మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవా...?
- ఇప్పటికైనా జీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కొనసాగించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్




**భువనగిరి, డిసెంబర్ 19(క్రైమ్ మిర్రర్):** మోడీ విధానాల వల్ల రోజుకు భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం దాపురించిందని, ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడు రోజులు వచ్చాయని హక్కుగా ఉన్న చట్టాన్ని పని కోసం పాలకుల దయ మీద ఆధారపడి విధంగా జీ రామ్ జీ -2025 పథకం తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో తీసుకువచ్చిన వీబీ జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు సిపిఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగిర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ ఏకపక్షంగా పార్లమెంటులో తనకు నచ్చిన బిల్లును ఆమోదింప చేసుకోవడం చాలా దారుణమని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి గాంధీ పేరును మార్చి రాముడి పేరు పెట్టి పేదల పొట్ట కొట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ఈ బిల్లు వల్ల వ్యవసాయ కూలీలు పేదలు నష్టపోయే పరిస్థితి ఉన్నదని దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని జాంగిర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేశారు మోడీ ప్రభుత్వం దగ్గర స్పష్టత లేదని విమర్శించారు. ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని అన్నారు. వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శించారు. వరకు 90% ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, 10% వాటా రాష్ట్ర ప్రభుత్వం ఉండేదని ఇప్పుడు కొత్త పథకంలో 40 % వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనె కుట్రలో భాగమేనని అన్నారు. పనులను 4 రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చారని ఈ పనులు మొత్తము కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చటమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రలాల్లో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని ఇప్పుడు ఉన్న దానిని కొత్త బిల్లులో రద్దు చేశారని విమర్శించారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలని ఉన్న నిబంధన ఇప్పుడు తొలిగించారని అన్నారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీం కోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింక్ , కొలతలతో వేతనాలు ఇస్తూ రెండు పూటల హాజరు , కేవైసీ చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళనకు చేస్తుంటే ఇప్పుడు బయమెట్రిక్, ఏఐ, జీపీఎస్ ను చట్ట బద్దం చెయ్యటం కంటే పేదలను ఉపాధి హామీ నుండి తొలగించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఇప్పటి వరకూ పంచాయతీలు ప్రధాన పాత్ర ఉన్నదని ఇప్పుడు అన్ని అధికారాలు కేంద్రంకు ఉంటాయని చివరకు సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీ తో చేస్తామని ప్రభుత్వం చెబుతుందని దీని వలన ఉపయోగం ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు. ఉపాధి హామీ నిధులతో ఎస్సీ ,ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం ఇస్తున్న భూముల అభివృద్ధి, కాలనీల అభివృద్ధి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, నివాస ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఉపాధి నిధులు మంజూరు చేస్తూ పనులు చేపట్టడం జరిగిందని ఇప్పుడు వాటి ప్రస్తావనే లేకుండా పోయిందని ఇలాంటి అనేక అంశాలు ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా అనేకం ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి పూర్తిగా నిర్వీర్యం , రద్దు ఇప్పుడున్న ఉపాధి చట్టంలో ఉందని అన్నారు. ఆనాడు గ్రామాల్లో పడిపోతున్న ఉపాధి పని దినాల వలన పేదలు బ్రతక లేరని ప్రభుత్వ భాద్యతగా భావించి 100 రోజు ఉపాధి చట్టంగా వచ్చిందని. ఇప్పుడు మిషన్ గా మార్చటం వల్ల ఉపాధి అవకాశాలు మరింత కుదించటం కోసం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచ్చింది అని అన్నారు. ఈ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా కొద్ది మేరకు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోతవని అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టటమే ఉండాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య , ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, ఎండి సలీం, కొండమడుగు నాగమణి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలు మానుకోండి.. వాస్తవాలు తెలుసుకోండి..

- సంగెం గ్రామంలో మంచి ఉద్దేశ్యంతో వాటర్ ఫిల్టర్ ప్రారంభించాం
- నెలకు రూ. 20 వేలు ఖర్చు పెట్టీ రెండేళ్లుగా సంగెం గ్రామస్తులకు నిరందించాం
- ఎన్నికల వ్యవహారంలో ఫిల్టర్ తొలగించాము అనేది పచ్చి అబద్ధం.
- కొందరు అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే అక్కడి నుండి ఫిల్టర్ తీసివేయాల్సి వచ్చింది
- పూర్తి సమాచారం తెలుసుకోకుండా మాపై దుష్ప్రచారం చేస్తే మంచిది కాదు
- సంగెం గ్రామంలో వాటర్ ఫిల్టర్ వివాదంపై క్లారిటీ ఇచ్చిన యెన్నం రఘుపతి రెడ్డి.





**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** అనవసరంగా తమపై దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని, ఏదైనా పూర్తి సమాచారం తెలుసుకున్న తర్వాత బయటకి తెలిపితే బాగుంటుంది కానీ ఏదీ లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం అవివేకమని సంగెం గ్రామ కాంగ్రెస్ నాయకులు యెన్నం రఘుపతి రెడ్డి మండిపడ్డారు. కేశంపేట మండలం సంగెం గ్రామంలో రాజుకున్న వాటర్ ఫిల్టర్ వివాదంపై ఆయన స్పందించారు. ఎలాంటి లాభపేక్ష లేకుండా నెలకు 20 వేల రూపాయల స్వంత ఖర్చుతో గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వృధాగా ఉన్న పంచాయతీకి చెందిన భవనంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రెండు సంవత్సరాలుగా నిరంతరాయంగా వాటర్ ఫిల్టర్ నడుపుతూ గ్రామస్తులకు నిరంధిస్తూ సేవ చేసామన్నారు. ఎన్నికలకు ముందు బోరు మోటర్లు కాలిపోవడంతో 30 వేల రూపాయల ఖర్చు చేసి వాటిని రిపేర్ చేయించి ఫిల్టర్ ప్రారంభించామన్నారు. అయితే వేస్ట్ వాటర్ పైప్లైన్ నిండి పోవడంతో గ్రామస్తులు వడ్ల ధాన్యాన్ని సీసీ రోడ్లపై ఎండబెడుతుండటంతో అవి పాడు కాకుండా ఉండటానికి వాటర్ ఫిల్టర్ నీటి సరఫరా ఆగిందన్నారు. తిరిగి పైప్ లైన్ పనులు చేయించి ఫిల్టర్ ను గ్రామస్తులకు అందుబాటులోనికి తేవాలని చూసిన క్రమంలో ఎంపీడీఓ అధికారికి ఎవరో ఫిర్యాదు చేశారని, ఫిల్టర్ అక్కడ నుండి తీసివేస్తే కొత్తగా ఏర్పాటు చేస్తారని పంచాయితీ కార్యదర్శి ద్వారా తమకు సమాచారం అందడంతో అక్కడ నుండి వాటర్ ఫిల్టర్ తొలగించడం జరిగిందన్నారు. ఇది ఏది తెలుసు కోకుండా సంగెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గెలవక పోవడంతోనే వాటర్ ఫిల్టర్ తీసివేశారని కొందరు ప్రచారం చేసి పైశాచిక ఆనందాన్ని పొందారన్నారు. మాకు గ్రామస్తులంతా ఒక్కటే సేవ చేశామే కానీ దుర్మార్గం చేయలేదు. అధికారుల ఆదేశాల మేరకే వాటర్ ఫిల్టర్ తీసివేశామనే విషయం గ్రహించాలని, అనవసరంగా తమపై కొందరు బురద చల్లాలనీ చూస్తే సహించమని ఘాటుగా స్పంచించారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం

- వేలాడుతున్న వైర్లతో భయభ్రాంతులకు గురవుతున్న రైతన్నలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామపంచాయతీలోని మోర్సుబావి దగ్గర వ్యవసాయ పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి అని రైతులు కోరుతున్నారు.డి ఈ కి ఏ ఈ కి ఎన్ని సార్లు మొర పెట్టుకున్న స్పందించని అధికార యంత్రాంగం,రైతులు పొలం దున్నాలన్న వరి చేను కోయాలన్న వేలాడుతున్న విద్యుత్ వైర్లతో భయభ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే పై అధికారులు స్పందించి ఈ యొక్క వైర్లను తొలగించి రైతులను ప్రమాదల నుండి కాపాడాలని కోరారు. గతంలోనూ వరిగడ్డి లోడుతో వెళుతున్న ట్రాక్టర్ వైర్లకు తగిలి తగలబడడం జరిగిందని,జాడ కిష్టయ్య జక్కుల రోశయ్య బుర్ర మధు జింకల ఐలయ్య జింకల మల్లయ్య తదితర రైతులు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించాం

- బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలలో అద్భుతమైన విజయం సాధించామని అన్నారు.ప్రజలు మార్పు కోరుతున్నారని, రాబోయే ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలవబోతుందని దీమా వ్యక్తం చేశారు.బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన కార్యకర్తలు నాయకులకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుర్కంటి వెంకట్ రెడ్డి బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన కొత్త కొత్తూరు గ్రామ BRS పార్టీ మహిళ నాయకురాలు..

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** రెండవ స్థానిక ఎన్నికల్లో భాగంగా నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఎలక్షన్లో సర్పంచ్ గా గెలుపొందిన శీలం వెంకటలక్ష్మి గారిని ఈరోజు ఆమె స్వగృహంలో మర్యాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొత్త కొత్తూరు %దీ=ూ% పార్టీ గ్రామ నాయకురాలు. ఈ సందర్భంగా షాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శీలం వెంకటలక్ష్మి గారు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమని కొత్త కొత్తూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ %డ% వార్డ్ అభ్యర్థిలకు ఆమె ధైర్యం చెప్పారు. అధికార పార్టీని ఎదుర్కొని నిలబడి గట్టి పోటీ ఇచ్చిన మీరు చూపిన స్ఫూర్తిని పోరాటాన్ని అభినందించారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ధైర్యం చెప్పారు.





# డంపింగ్ యార్డు పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, డిసెంబర్ 19: మిర్యాలగూడ పట్టణంలో ఏళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న చెత్త డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణ మండలం గూడూరు గ్రామ శివారులోని ఈదులగూడ శివారులో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు.గత కొన్ని సంవత్సరాలుగా భారీగా చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన, కాలుష్యం కారణంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్వయంగా అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు డంపింగ్ యార్డులోని చెత్తను రీసైకిల్ చేసి, పూర్తిస్థాయిలో తొలగించే దిశగా ప్రైవేట్ కంపెనీలతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు.ప్రైవేట్ సంస్థ ప్రతినిధులతో కలిసి డంపింగ్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే, అతి త్వరలోనే అక్కడి చెత్తను పూర్తిగా తొలగించి పట్టణ ప్రజలకు,పరిసర గ్రామాల ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రజారోగ్యం,పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, మాజీ కౌన్సిలర్ చల్ల వెంకన్న నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మణికొండ మున్సిపాలిటీని నాలుగు డివిజన్‌లుగా ఏర్పాటు చేయాలి

**కుంభగళ్ల ధనరాజ్**

గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీలో జనాభా ప్రతిపధికన నాలుగు డివిజన్‌లను ఏర్పాటు చేయడం శ్రేయస్కరం అని కుంభగళ్ల ధనరాజ్ కోరారు. మణికొండ మున్సిపాలిటీలో 90 వేల వరకు ఓటర్లు, దాదాపు రెండు లక్షలపైచిలుకు జనాభా ప్రజలు ఉన్నారన్నారు. కేవలం రెండు డివిజన్లు మణికొండ, నెక్నాంపూర్‌లు మాత్రమే చేయడం అన్యాయమని అన్నారు. కనీసం పుప్పాలగూడ, చిత్రపురిల పేర్లతో కలిసి మొత్తం నాలుగు డివిజన్లు చేయాలన్నారు. ఒక వేళ సాధ్యసాధ్యాలు కానీ పరిస్థితిలో కనీసం పుప్పాలగూడ పేరును ఒక డివిజన్ పెంచాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం మణికొండ పరిసర ప్రాంతాలలో పేరు గాంచిన అల్కాపూర్ టౌన్‌సిప్‌తో పాటు వెంకటేశ్వర కాలనీ, ఈవివి కాలనీ, పోయినార్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, గోల్కొండ హిల్స్, బ్లూల్యాగూన్, కోహినూర్ విల్లాస్, ప్లోటిలా, వుడ్‌ల్యాండ్స్ విల్లాలు అన్ని నెక్నాంపూర్ పరిధిలో విరివిగా ఉన్నవని నెక్నాంపూర్ పేరు మాత్రం మార్చవద్దని విన్నవించారు.

## విజయవంతంగా అయ్యప్ప మహాపాదయాత్ర పూర్తి చేసుకోని వచ్చిన ఓరుగంటి మల్లేష్‌గుప్తాకు సన్మానం



గండిపేట(క్రైం మిర్రర్): సువర్ణ భూమి శబరిమల మహాపాదయాత్రలో భాగంగా శ్రీ వాసవి అమ్మవారి భక్తుడు ఓరుగంటి మల్లేష్‌గుప్తా(బాబుల్‌రెడ్డినగర్, కాటేదాన్) వాస్తవ్యులు 6వ సారి కాటేదాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి శబరిమల చేరుకోన అయ్యప్ప స్వామిని దర్శించుకోని విజయవంతంగా చేరుకున్నారు. ఈ సందర్భంగా బాబుల్‌రెడ్డినగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆయనను శుక్రవారం ఘనంగా సత్కరించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్, వల్లపు జగన్, సురేష్, రమేష్, లింగం, అరుణ్, రవి, వాసవి దేవాలయం ఫౌండర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాస్‌గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ గుడిపల్లి శేఖర్‌గుప్తా, సోమ అశోక్‌గుప్తా, పూరి శ్రీనివాస్‌గుప్తా, గంగూలీ, నర్సింహ్మగుప్తా, ఆర్యవైశ్య మండల సంఘం ప్రెసిడెంట్ వనమాల సురేష్‌గుప్తా, వల్లకొండ విజయ్‌కుమార్‌గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణగుప్తా, పాండుగుప్తా, ఎస్.ప్రకాష్‌గుప్తా, ప్రశాంత్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను కలిసిన కాంగ్రెస్ నూతన సర్పంచులు

మిర్యాలగూడ డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్): మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు శుక్రవారం ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సర్పంచులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అలాగే నూతన సర్పంచులు ఎమ్మెల్సీని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సర్పంచులకు సూచించారు.పోటీ చేసి ఓటమి చెందిన అభ్యర్థులు నిరాశ చెందకుండా ప్రజాసేవలో కొనసాగాలని ధైర్యం చెప్పారు. ఐక్యతతో ముందుకు సాగితే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# నూతన సర్పంచ్ ను సన్మానించిన కొత్త కొత్తూరు గ్రామ పార్టీ మహిళ నాయకురాలు..

ఖమ్మం (క్రైమ్ మిర్రర్): రెండవ స్థానిక ఎన్నికల్లో భాగంగా నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఎలక్షన్లో సర్పంచ్ గా గెలుపొందిన శీలం వెంకటలక్ష్మి గారిని ఈరోజు ఆమె స్వగృహంలో మర్యాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొత్త కొత్తూరు %దీ=వా% పార్టీ గ్రామ నాయకురాలు. ఈ సందర్భంగా షాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శీలం వెంకటలక్ష్మి గారు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమని కొత్త కొత్తూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వార్డ్ అభ్యర్థిలకు ఆమె ధైర్యం చెప్పారు. అధికార పార్టీని ఎదుర్కొని నిలబడి గట్టి పోటీ ఇచ్చిన మీరు చూపిన స్ఫూర్తిని పోరాటాన్ని అభినందించారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ధైర్యం చెప్పారు.





## రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ సిహెచ్ రాజు

**ట్రాఫిక్ దారి మళ్లింపు**


గండిపేట్, (క్రైంమిర్రర్) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రోడ్డు పనుల నేపథ్యంలో ట్రాఫిక్ దారి మళ్లింపులు ఉండనున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ ట్రాఫిక్ సీఐ సీఐ సిహెచ్ రాజు తెలిపారు. అందులో భాగంగా దుర్గానగర్ నుంచి అత్తాపూర్ వెళ్లే వారు అరాంఘర్ అండర్ పాస్, బహదూర్ పురా నుంచి అత్తాపూర్‌కు వెళ్లే వారు కుడి చేయి వైపు మన్మోహన్ సింగ్ ఫ్లో ఓవర్ పిల్లర్ 9, శివరాంపల్లి కమాన్, శివరాంపల్లి గ్రామం, పీవీఎన్ఆర్ నెంబర్ 294 మీదుగా అత్తాపూర్, శంషాబాద్ నుంచి అత్తాపూర్ వచ్చే వారు వ్యవసాయ వర్సిటీ ఫ్లై ఓవర్, శివరాంపల్లి స్లిప్ రోడ్డు, విజయ ఆయిల్ మిల్, పీవీఎన్ఆర్ నెంబర్ 300 అత్తాపూర్, శంషాబాద్ నుంచి అత్తాపూర్ వెళ్లే వారు అరాంఘర్ మన్మోహన్ సింగ్ ఫ్లై ఓవర్ పిల్లర్ నెంబర్ 9, శివరాంపల్లి కమాన్, శివరాంపల్లి, అత్తాపూర్ వయా పిల్లర్ నెంబర్ 294 మీదుగా వెళ్లాలని తెలిపారు.

## బండరాయితో మోదీ మహిళ హత్య



గండిపేట(క్రైం మిర్రర్): బండరాయితో మోదీ ఓ మహిళను అతికిరాతకంగా హత్య చేసిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండిపేట మండలం ఖానాపూర్ ప్రాంతానికి చెందిన వన్నెగారి వెంకటయ్య, వన్నెగారి మొగులమ్మ(49) కనిపించకుండాపోయిందని ఫిర్యాదు అందడం జరిగిందన్నారు. ఈ మేరకు దర్యాప్తులో భాగంగా సదరు అదృశ్యమైన మహిళ ఖానాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 40లో ఒక గది భవనం నిర్మాణంలో ఉన్న ప్రదేశంలో మరణించి ఉన్నట్లు కనుగొనడం జరిగిందన్నారు. మృతదేహాన్ని పరిశీలించగా మెడ, ముఖంపై గాయాలు ఉన్నాయన్నారు. మృతురాలిని రాయితో దాడి చేసి హత్య చేసి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. నిందితులను గురించి పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతుందని పోలీసులు వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హైదర్‌గూడ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు



గండిపేట(క్రైం మిర్రర్) : వేదపండితుల మంత్రోచరణల మ్యధ్య శుక్రవారం హైదర్‌గూడలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు, అభిసేకం చేసి అమ్మవారికి పూలు,న పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం దాత గోదెల చంద్రయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ పూజల్లో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు బెయిల్ కండిషన్‌కు అనుగుణంగా నడుచుకోవాలి

**రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్‌గౌతమ్**



గండిపేట(క్రైం మిర్రర్): రౌడీషీటర్లు బెయిల్ కండిషన్‌కు అనుగుణంగా నడుచుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్‌గౌతమ్ హెచ్చరించారు. శుక్రవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లతో పాటు నార్సింగి రౌడీషీటర్లు, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వ రరావు, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరెడ్డిలతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ యోగేష్‌గౌతమ్ మాట్లాడుతూ వివిధ కేసులలో నార్సింగి, అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లుగా నమోదైన వారు చట్టానికి లోబడి సత్ప్రవర్తనంతో జీవించాలన్నారు. సంఘంలో గౌరవంగా బ్రతక లేకుండా ప్రజలకు ఎలాంటి ప్రజలకు ఎలాంటి కల్పించే వారి పట్ల భయభ్రాంతులకు గురి చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అనుమానస్పందంగా తిరిగే వారిపై ప్రజలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కుకంప్లెంట్ ఇవ్వాలని ప్రజలకు ఎలాంటి పోరపాటు చేసిన బెయిల్ రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేసుకోని రిమాండ్‌కు పంపిస్తామని డీసీపీ హెచ్చరించారు. సమాజంలో గౌరవ ప్రదనంగా జీవించాలని కోరారు.

# క్రిస్మస్ ముందస్తు భద్రతా చర్యలు

**బాలానగర్‌లో చర్చల పెద్దలతో సీఐ సమావేశం**

బాలానగర్, డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) : రానున్న క్రైస్తవుల ప్రధాన పండుగ క్రిస్మస్ సందర్భంగా, బాలానగర్ పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. ఇందులో భాగంగా, శుక్రవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు సరిత రెడ్డి, వినోద్ కుమార్ నేతృత్వంలో డివిజన్ పరిధిలోని పలు చర్చిలను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు చర్చిల పెద్దలు, పాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హెచ్ఐఎల్ క్రైస్ట్ చర్చ్, రాజు కాలనీ ఎలిమ్ ఎం.బి చర్చ్, నవజీవన్ నగర్ వధువు సంఘం చర్చ్, సాయి నగర్‌లోని బాప్టిస్ట్ చర్చ్, హెబ్రోన్ చర్చ్ సంఘ పెద్దలతో ఆయన మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. క్రిస్మస్ దినాన చర్చిల్లో నిర్వహించే కార్యక్రమాల వివరాలను సీఐ నర్సింహా రాజు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, పండుగ వేళల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసుల తరఫున పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు చర్చిలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు. అదనపు సిబ్బందిని నియమించి, నిఘా పెంచుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



# ఐడిపియల్ భూములను పరిరక్షించాలి...వామపక్ష పార్టీ లు సిపిఐ, సీపీఎం



**బాలానగర్, డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఐడిపియల్ భూములను కాపాడాలని సిపిఐ, సీపీఎం పార్టీ ల ఆధ్వర్యంలో ఐడిపియల్ దగ్గర శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని వారు మాట్లాడుతు ప్రభుత్వం వేసిన విచారణ కమిటీ నీ స్వాగతిస్తున్నామని, విచారణ కమిటీ నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, ఐడిపిఎల్ ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలరీత్యా ఉపయోగించేలా చేయాలనీ అన్నారు. ఐడిపిఎల్ కంపెనీలో పనిచేసిన కార్మికులు కంపెనీ లాకౌట్ సందర్భంగా తీవ్రంగా నష్టపోయిన కార్మికులకు సహాయం చేయాలని, ఐడిపిఎల్ భూమిని కబ్జా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని 900.20 ఎకరాల భూమి కాపాడాలని అన్నారు. గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు బహిరంగంగా నువ్వంటే నువ్వు కబ్జాలు చేసామని చెబుతున్న విచారణ కమిటీ వేసిన అక్కడ కానీ కబ్జాలలో నిర్మాణ పనులు జరగడం వెనకాల ఏ ప్రమేయం ఉందో ప్రజలకు అర్థం కాకుండా ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్సవాలు వెంటనే ఐడిపీల్ భూమిని కాపాడాలని అన్నారు. ఇంద్రనగర్ బస్తీలో గత 30-40 సంవత్సరాల నుండి నివాసముంటున్న నిరుపేదలకు పట్టాలిచ్చి కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం పార్టీలు డిమాండ్ చేశాయి. లేని పక్షంలో మిగిలిన నిరుపేద ప్రజలందరినీ ఐక్యం చేసి భూ గుడిసెలను వేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు, సిపిఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, హరినాథ్, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, కె. మనోజ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుపొందిన కాలనీ కెపిహెచ్బి

- కెపిహెచ్బి కాలనీని మూడుముక్కలుగా విభజన చేయవద్దు
- గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేసిన కెపిహెచ్బి కాలనీ వాసులు



**కూకట్ పల్లి, డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరొందిన కేపిహెచ్బి కాలనీని విభజించి మూడు ముక్కలు చేయవద్దు అని కెపిహెచ్బి కాలనీ మొదటి రోడ్డు గాంధీ విగ్రహం దగ్గర కెపిహెచ్బి కాలనీ వాసులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. కెపిహెచ్బి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి నుంచి కల్వరి టెంపుల్ వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్ అని, బాలాజీ నగర్ డివిజన్ అని, వసంత నగర్ డివిజన్ అని మూడు ముక్కలుగా చేశారని, 46 సంవత్సరముల క్రితం ఆవిర్భవించిన కేపీహెచ్బీ కాలనీ అస్తిత్వం కోల్పోతుందని అలా కాకుండా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 నుంచి జేఎన్టీయూ రోడ్డు వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్ -1 గా, జేఎన్టీయూ రోడ్డు నుంచి కల్వరి టెంపుల్ ముందు రోడ్డు వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్- 2 గా చేయాలని కాలనీవాసులందరూ ముక్తకంఠంతో కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, జె.ఎస్ నారాయణరావు, రాచకొండ భాస్కర్, ముప్పాళ్ళ సాంబశివరావు, గాలి బాలాజీ, శరత్ బాబు, షేక్ మహబూబ్, అకనంబట్టు కుమార్ రెడ్డి, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, అట్లూరి దీపక్ చౌదరి, ప్రసాద్, అంజి, గోవర్ధనాచారి, ఆర్కే చౌదరి, పట్లోళ్ల సాయినాథరెడ్డి, తులసి రెడ్డి, ఆర్ వి సత్యనారాయణ, మదన్, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, నంద్యాల రవి, నరసింహులు, శ్రీనివాస్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, గంధం కరుణాకర్ నాయుడు, కోక్కిలగడ్డ ఫణికుమార్, దొడ్డి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరై సంఘీభావాన్ని తెలియజేశారు.

# వ్యయ నివేదికలు ఇవ్వకపోతే చట్టప్రకారం చర్యలు

- 45 రోజుల్లోపు అభ్యర్థులు ఎంపీడీవోలకు సమర్పించాలి : ఎన్నికల సంఘం

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు పదవులకు పోటీ చేసిన అభ్యర్థులందరూ తమ వ్యయ నివేదికలను నిర్ణీత గడువులోగా సంబంధిత ఎంపీడీవోలకు సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థులిచ్చే నివేదికలను ఎంపీడీవోలతో పరిశీలింపజేసి.. వాటిని ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో అప్ లోడ్ చేయించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు సూచించింది. సకాలంలో నివేదికలు ఇవ్వని అభ్యర్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. రాష్ట్రంలో మూడు దశల పంచాయతీ ఎన్నికలు బుధవారంతో పూర్తయ్యాయి. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం.. ప్రతి అభ్యర్థి నామినేషన్ వేసిన తేదీ నుంచి ఫలితాల ప్రకటన వరకు ఎన్నిక కోసం చేసిన అన్ని ఖర్చులను ప్రత్యేక బ్యాంకు ఖాతాలో చూపించి.. ఫలితాలు వెల్లడైన 45 రోజుల్లోపు పూర్తి వ్యయ నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలి. అలా చేయని అభ్యర్థులను మూడేళ్ల పాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించే అధికారం ఎన్నికల సంఘానికి ఉంది. ఒకవేళ గెలిచిన అభ్యర్థులైతే, వారు తమ పదవిని కోల్పోతారు. ఒకటి, రెండు, మూడు దశల్లో పోటీ చేసిన వారు వరుసగా జనవరి 24, 27, 30వ తేదీల్లోగా తమ నివేదికలు సమర్పించాలి.



# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి...రాజీయే రాజమార్గం

- బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి

**బాలానగర్, డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం %డ% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.



# ఉప సర్పంచ్ గా ఆకుల కృష్ణ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా 5వ వార్డు బీజేపీ సభ్యులు ఆకుల కృష్ణ ఎన్నికయ్యారు. ఈ నెల 11న మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం జరిగింది.శుక్రవారం ఎన్నికల అధికారి ఎంఈఓ సైదా నాయక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఉపసర్పంచ్ గా ఐదో వార్డుకు చెందిన బీజేపీ వార్డు సభ్యులు ఆకుల కృష్ణ పేరును 6 వార్డు సభ్యులు కుంభం కృష్ణయ్య ప్రతిపాదించగా 12వార్డులకు గాను ఆరుగురు వార్డు సభ్యులు మెజార్టీ మద్దతు తెలపడంతో ఉపసర్పంచ్ గా ఆకుల కృష్ణ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.గ్రామంలో 12 వార్డుల్లో 6వార్డుల్లో కాంగ్రెస్,3 వార్డుల్లో బిఆర్ఎస్,3వార్డుల్లో బీజేపీ వార్డ్ మెంబర్లు గెలుపొందారు. కాగా ఉపసర్పంచ్ కృష్ణ బీజేపీ నుండి పోటీ చేసి గెలిచి ప్రస్తుతం ఉపసర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ కి మద్దతు తెలిపడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్



**చౌటుప్పల్.డిసెంబర్ 19. క్రైమ్ మిర్రర్ :** గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, వార్డ్ మెంబర్లకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.మునుగో డు నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సుపరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డ్ మెంబర్ల ను భారీ మెజార్టీతో గెలిపించినారని, మునుముందు గ్రామాలలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని,సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ నియోజకవర్గంలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్గూరి స్నేహ దుర్గయ్య సన్మానం

గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి.

ఐటీ, ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ

**కోదాడ, డిసెంబర్ 19 క్రైమ్ మిర్రర్:** గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బల్గురు స్నేహ దుర్గయ్య లు అభినందనీయములు అని ఐటి ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో గణపవరం గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్గూరి స్నేహ దుర్గయ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులను మేధావులను పెద్దల సహకారంతో సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడంలో ముందుండాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రెడ్డి, పోశం కృష్ణయ్య, శాంకురి గురవయ్య, వరహాల్ రెడ్డి, కసాని శ్రీను, దనమూర్తి, పోశం శ్రీను, మూసిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిల్పకుంట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య ఆదేశాల మేరకు మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శుక్రవారం నూతన కాంగ్రెస్ కమిటీ ని ఏన్నుకున్నట్లు నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు.గ్రామ శాఖ అద్యక్షులు గా పులుసు సైదులు, ఉపాధ్యక్షులు గా బాణాల మల్లారెడ్డి, కార్యదర్శిగా పంతం వెంకన్న ను ఏన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణా నాయక్ జిల్లా కార్యదర్శి బాణాల సుదర్శన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల నాగమల్లు, మోహన్ రెడ్డి, బత్తుల మల్లయ్య, నర్సిరెడ్డి, పంతం వెంకన్న, సురేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవంతి నగర్ తోట లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్ పల్లి, డిసెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ మోతీ నగర్ లోని అవంతి నగర్ తోట లో కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పనులు ఆలస్యమైన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తనను సంప్రదించాలని ప్రజలకు అందుబాటులోకి పూర్తి చేసి త్వరలోనే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్, డివిజన్ ప్రెసిడెంట్ అంబటి శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ, తన్నీరు తిరుపతి, సత్యం, ప్రెసిడెంట్లు, వెంకటేశ్వర్లు, జోసఫ్, కండోజర్, మాజిద్ ఖాన్, ఉదయ్ కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, దినేష్, అశ్విన్, శేఖర్, అశోక్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 20-12-2025


# ఏనుగు రవీందర్ రెడ్డి నీది ఏ పార్టీనో చెప్పాలి.

**మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.**



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో తన నివాసం వద్ద స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ....బాన్సువాడ నియోజకవర్గంలో మొదటి,మూడవ విడతలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 137 గ్రామ పంచాయితిలలో 106 గ్రామ పంచాయతీలలో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఎన్నికయ్యారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు సహకారంతో బాన్సువాడ నియోజకవర్గంలో 81% సర్పంచులు పోచారం బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఎన్నికయ్యారు.ఇంత మంది సర్పంచులను గెలిపించారంటే ఆది నియోజక వర్గ ప్రజలకు పోచారంపై ఉన్న నమ్మకం అని తెలిపారు.మిగిలిన స్థానాల్లో రెబెల్ గా ( ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం ) 16 మంది,బిఆర్ఎస్ పార్టీ తరపున 4 గురు,బీజేపీ పార్టీ తరపున 6గురు సర్పంచ్ లుగా గెలుపొందారు.బాన్సువాడ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ లేదు,ఇక ఉన్నది ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం,వారు కూడా నియోజకవర్గం మొత్తంలో 16 మంది సర్పంచులు మాత్రమే గెలుపొందారు.అంటే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నియోజకవర్గ ప్రజలకు ఎంతగా నమ్మకం ఉందో అర్థం చేసుకోవాలనీ అన్నారు.రాష్ట్రంలోనే బిఆర్ఎస్ పార్టీ తరపున అతి తక్కువ సర్పంచ్ స్థానాలు గెలిచారంటే అది బాన్సువాడ నియోజకవర్గంలోనే,అత్యధికంగా గెలుపొందిన సర్పంచులు అంటే బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్ బలపరిచిన సర్పంచులే అని తెలిపారు.ఏనుగు రవీందర్ రెడ్డి విషయానికి వస్తే నువ్వు మమ్మల్ని అడగడం కాదు అసలు నువ్వు ఏ పార్టీ లో ఉన్నావో ఆది చెప్పాలి ముందు,ఎందుకంటే బాన్సువాడలో 7 మండల కేంద్రాలలో నువ్వు బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారు అన్నావు,మరి రెండు బీజేపీ,రెండు బిఆర్ఎస్,రెండు పోచారం శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు మరి నువ్వు బలపరిచిన అని చెప్పున్నావ్ కదా అంటే బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు మద్దతు తెలిపినట్లే కదా అని తెలిపారు.బాన్సువాడ నియోజకవర్గంలో చాలా వరకు సర్పంచ్ స్థానాల్లో రెబెల్ గా అభ్యర్థులను బరిలో ఉంచి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తి ఏనుగు రవీందర్ రెడ్డి,బీర్కూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ గా గెలిచిన వ్యక్తిని కలిసి శాలువాతో సన్మానిస్తావు అంటే బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసినట్టే కదా,నీ సొంత గ్రామంలోనే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందడం జరిగింది,అంటే నీ సొంత గ్రామంలోనే గెలిపించుకోలేనోడివి ఇక్కడికి వచ్చి ఏం గెలిపిస్తావ్ ? అని ప్రశ్నించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాన్సువాడ నియోజకవర్గానికి వెళ్లకూడదు అని నిన్ను ఆదేశించిన సిగ్గులేకుండా ఇంకా ఇక్కడే తిరుగుతున్నావు,ఇప్పటికైన నిన్ను బాన్సువాడ నియోజకవర్గంలో నమ్మేవారు లేరని తెలుసుకో అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖంబాపూర్ లో ఘనంగా ఎలామాస వేడుకలు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలోని కంబాపూర్ గ్రామంలో శుక్రవారం ఎలమాస (శూన్యం) పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు జొన్న,శనగ చేలల్లో పండుగను నిర్వహించారు.అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు చేసి పిండి వంటలు చేశారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు.దీంతో తమ చేలలో సందడి చేశారు.

## చలో ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ఘన విజయం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 19 :** అన్ సి పి పార్టీ అన్ డి ఏ కూటమి అన్ వై సి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఎన్టీఆర్ భవన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చలో ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ఘనంగా విజయవంతమైంది. ఈ కార్యక్రమం ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ ధీరజ్ శర్మ గారి ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు మరియు ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ అజిత్ దాదా పవార్ గారి మరియు పార్టీ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, జాతీయ ఇన్‌చార్జ్ అవినాష్ ఆదిక్ గారి ఆదేశాలు, మార్గదర్శకత్వం మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా అన్ వై సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ మద్దిశెట్టి సామేలు గారి చేతుల మీదుగా శ్రీ మధుసూధన్ యాదవ్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ అధ్యక్షులుగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 18 జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఎన్సీపీ పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వారు శ్రీ మెజేష్ గారు,శ్రీమతి ఉమా గారు శ్రీ శివ యాదవ్ గారు,శ్రీ కోటేశ్వరరావు గారు శ్రీ పలగాని శ్రీనివాస్ గౌడ్ గారు శ్రీ రాజులపాటి ఐలయ్య గారు ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ బలపాటు మరింత పెరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు.



## అంబటి సుబ్బారావు గారిని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )డిసెంబర్ 19 :** ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు గారు ఇటీవల హైదరాబాద్ లో గుండె ఆపరేషన్ చేయించుకొని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మద్దులపల్లి లోని వారి స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటుండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ గారు వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి మనోధైర్యం చెప్పి, వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారి తదితరులు వున్నారు.

## మీనాక్షి నటరాజన్ కలసిన చంద్రశేఖర్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ మరియు విశ్వనాథన్, సచిన్ లను మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారని అన్నారు.

## యరుగండ్లపల్లి ఉప సర్పంచ్ గా క్రిష్ణమ్మ.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరుగండ్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా, చామకూర క్రిష్ణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు సభ్యులు ఆమెకు మద్దతును ప్రకటిస్తూ, రిటర్నింగ్ అధికారి ముందు ఏకగ్రీవం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న, వార్డు సభ్యులకు, వార్డు మెంబర్ గా గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో తనకు భాగస్వామ్యం కల్పించిన సర్పంచ్ వల్లాల సంతోష్ యాదవ్ కు ధన్యవాదములు తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో బారి మోసానికి పన్నాగం.

**18 లక్షల రూపాయలు కాపాడిన నల్లగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు.**

**సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి -సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపులకు గురి చేస్తూ, 18 లక్షల రూపాయలు తమ అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయాలని, లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన, కేసును నలగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి, బాధితుని వద్ద నుండి 18 లక్షల రూపాయలు బదిలీ కాకుండా కాపాడారు.

**ఇక వివరాల్లోకి వెళ్తే..**

నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్ టీచర్ పుచ్చకాయల దేవేందర్ రెడ్డి సెల్‌ఫోన్‌కు, సైబర్ నేరగాళ్లు కొత్త సిమ్ తీసుకుని అతనికి ఫోన్ కాల్ చేసి, బెంగళూరులో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు, తప్పుడు ఆరోపణలు చేస్తూ, మిమ్ములిని అరెస్ట్ చేస్తున్నట్లు బెదిరిస్తారు. మీరు అరెస్ట్ కాకుండా ఉండాలంటే, మేమిచ్చిన అకౌంట్ నెంబరుకు వెంటనే 18 లక్షలు డిపాజిట్ చేయాలంటూ డిమాండ్ చేస్తారు. వీరి బెదిరింపులకు భయపడి బాధితుడు, ప్రకాశం బజార్‌లోని ఎస్‌బీఐ బ్యాంకుకి వెళ్లి 18 లక్షల రూపాయలను, డిపాజిట్ చేయాలని మేనేజర్ ను కోరడంతో, అనుమానం వచ్చిన మేనేజర్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణమే సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణుకుమార్, సిబ్బంది అక్కడికి చేరుకొని, దేవేందర్ రెడ్డిని విచారించగా జరిగిన సంఘటన తెలపగా, అతనికి వచ్చిన ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించి, సైబర్ నేరగాళ్లకు తిరిగి కాల్ చేసి ప్రశ్నించగా తడపడుతూ, వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డియస్పి మాట్లాడుతూ, డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రభుత్వ సంస్థలు కానీ, అధికారులు గాని బెదిరించటం, భయపెట్టడం చేయరని, వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు చేయరని, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకుండా, వెంటనే %ఘఘ.ఎఎవతీఎతీఅవ.ఆ్రఙీజ.అ౫% నందు కాని 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కానీ ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు. సకాలంలో స్పందించి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, కాపాడిన నల్లగొండ సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్సై విష్ణు, హెడ్ కానిస్టేబుల్ రియాజ్, కానిస్టేబుల్ మోక్షిద్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.



## యాపలపాయ తండా సర్పంచ్ నీల మాకట్లాల్ ను అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ...

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 19 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం రోజు చందంపేట మండలం యాపలపాయ తండా సర్పంచ్ గా 116 ఓట్లతో విజయం సాధించినకేతావత్ నీల మకట్లాల్ ను అభినందించి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా సర్పంచ్ నీలా మకట్లాల్ నాయక్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి మరియు నల్లగొండ టైగర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి మరియు దేవరకొండ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సహకారంతో యాపలపాయ తండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని మరియు నా కోసం కష్టపడి నిరంతరం నా గెలుపు కోసం పనిచేసిన గ్రామ ప్రజలకు పెద్దలకు,ఉద్యోగస్తులకు మరియు యువతకు నా కోసం ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన మిత్రులకు మరియు నా కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అని అన్నారు.




## ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి సర్పంచ్‌గా అఖండ విజయం

**గ్రామ అభివృద్ధికి నవశకం సర్పంచ్ గా రాష్ట్ర చరిత్రలోనే సంస్థాన్ దే అత్యధిక మెజారిటీ**

**యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్దుల మురళి యాదవ్ ఉప్పల శ్రీనివాస్**

**సంస్థాన్ నారాయణపూర్,డిసెంబర్ 19(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో 3027 ఓట్ల తేడాతో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో అఖండ విజయం సాధించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి గెలుపుతో గ్రామంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్దుల మురళి యాదవ్, ఉప్పల శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆరున్నర సంవత్సరాలుగా ఉప్పల లింగస్వామి పేద ప్రజలపై మమకారంతో చనిపోయిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారిలో మనోస్థైర్యాన్ని నింపి బాసటగా నిలిచాడని, అలాగే యువత కోసం క్రీడ పోటీలు , ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయించి అండగా ఉంటూ ప్రజా ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో విజయం సాధించాడని వారు పేర్కొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అవామాస్య పూజలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బండ్లగూడ జాగీరు సర్కిల్ గంధంగూడ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారి అభిషేకం, అలంకరణ, ఆలయ అర్చకులు అలంకరించారు. ఉదయం 9 గంటలకు గణపతి పూజ, చండీహోమం, సంకల్పం మొదలగునవి ప్రారంభమయ్యాయి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమావాస్య సందర్భంగా చండీ హోమం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలచే ఆలయ ప్రాంగణం దైవత్వంతో నిండుకుంది. 13 అధ్యాయాలు, 700 శ్లోకాలతో కూడిన వేదపండితుల మంత్రోచ్ఛరణ దివ్యంగా జరిగింది. భక్తులందరూ మహిళలు ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నుంచి విచ్చేసిన సంఘ సభ్యులు దాదాపూగా 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అన్నప్రసాద స్వీకరించి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. అన్నదాత దాతలుగా కొకుంట్ల వినయ్‌కుమార్‌జ్యోతి, కొకుంట్ల ప్రవీణ్‌కుమార్‌శ్రీవాణి, కొకుంట్ల రమేష్‌కుమార్‌మాధవి, వంగేటి సురేష్‌శిరీషలు నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలని సెక్షన్ టెక్నికల్ ఆఫీసర్‌కు వినతి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బండ్లగూడ జాగీర్ సర్కిల్ 123వ డివిజన్ బైరాగిగూడ, గంధంగూడ పరిధిలోని వివిధ కాలనీలలో నీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలని హిమాయత్‌సాగర్ సెక్షన్ టెక్నికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. బైరాగిగూడ ఓల్డ్ విలేజ్, విద్యానగర్, గంధంగూడలోని అనేక కాలనీలలో గత కొద్ది రోజులుగా మంచినీటి సమస్యుందని హిమాయత్‌సాగర్ సెక్షన్ టెక్నికల్ ఆఫీసర్ ఎల్లమయ్యకు వివరించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేయాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. గంధంగూడలోని శాఖర గుట్ట మీద నూతనంగా నిర్మించిన 2ఎంఎల్ సామర్థ్యం గల మంచినీటి ట్యాంకుని వీలైనంత త్వరగా ఉపయోగంలోకి తీసుకువస్తే సమస్య తీరుతుందన్నారు. స్పందించిన టెక్నికల్ ఆఫీసర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయి, తుది పరిశీలన పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ట్యాంకు ఉపయోగంలోకి వస్తే గంధంగూడ పరిసర కాలనీలలో ఎండాకాలంలోనూ ఎటువంటి నీటి సమస్య ఉండదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్‌గౌడ్, రాములు, శ్రీనివాస్, బీజేపీ నాయకులు మహేష్‌కుమార్‌యాదవ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 20-12-2025 7

# మునుగోడు నియోజకవర్గంలో చలమల దారేటు...

- గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థుల గెలుపుకు పరోక్షంగా సహకారం...
- బిజెపి సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో చలమలకు సన్మానం...
- నియోజకవర్గం లో సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకొని పార్టీ ప్రతిష్ట దెబ్బతీస్తున్న చలమలపై చర్యలు ఉండావా...?




**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 19(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెరువు గ్రామంలో, అధికార పార్టీ కాకుండా బీజేపీ పార్టీ అభ్యర్థి గెలిపించడంలో, చలమల కృష్ణారెడ్డి హస్తం ఉందా? అవును ఉంది అనే ఆరోపణ వినిపిస్తున్నాయి. రేపే ఎన్నికలు అనే రోజు వరకు ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో తిరిగిన కొంతమంది రెడ్డి నాయకులు ఎన్నికల రోజు కనపడకుండా ఉండటం పలు విమర్శలకు తావిస్తుంది. అదే రోజు చలమల కృష్ణారెడ్డి బిజెపి నాయకులతో కలిసి శాలువాతో సత్కారం చేయించుకోవడం,వారితో కలిసి ఉన్న ఫోటో పై పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. చలమల తీరుపై కాంగ్రెస్ నాయకులు పలు ఆరోపణలు చేస్తున్నారు . బీజేపీ పార్టీ సర్పంచ్ గెలిచిన చోట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి సన్మానం చేసుకోవడం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు ? బీజేపీకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి కి ఏం సంబంధం ఏమిటని ప్రశ్నార్థకంగా మిగిలింది. చలమల బిజెపి వైపు మొగ్గు చూపుతున్నాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బిజెపి నాయకులతో కలిసి ఉండటం నిజమే అయి ఉండవచ్చునని, గెలిచిన బీజేపీ పార్టీ సర్పంచ్ ర్యాలీలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి శాలువాతో సత్కారం చేయించుకోవడంపై రెడ్డి రాజకీయం నడుస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విధంగా నాగవారిగూడెం , గొల్లగూడెం గ్రామాలకు చలమల్ల సరైన సహకారం అందించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా మల్లారెడ్డిగూడెం లో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సొంత గ్రామం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోకపోవడం స్వతంత్ర అభ్యర్థి గెలిపించడంలో చలమల పాత్ర ఉందని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు.. నారాయణపురం మండలంలో ఒక వర్గం ఏర్పాటు చేసుకొని, కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలు తన వర్గం కాకుండా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ఏ అభ్యర్థి నైనా ఓడించడానికి సాయ శక్తులు ప్రయత్నం చేయడం జరిగిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అల్లందేవిచెరువు,లింగ వారి గూడెం, మల్లారెడ్డిగూడెం, చిమిర్యాల, మహమ్మదాబాద్ , కంకణాలగూడెం, ఇలా చెప్పుకుంటూ వెళితే సుమారు 10 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ గెలువనీయకుండా చేసినటువంటి చలమల కృష్ణారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ విధమైన చర్యలు తీసుకుంటది అనేది వేచి ఉండాలని అంటున్నారు. వివిధ రాజకీయ నాయకులు. సొంత పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఓడించడానికి ముఖ్య పాత్ర వహిస్తున్న చలమల కృష్ణారెడ్డి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని అనుకుంటున్నారు.






## ఉపసర్పంచ్ గా ఓర్సు సైదులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కాటం వెంకటేశం విజయం సాధించడం జరిగింది. ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియలో బాగంగా కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం ఎన్నికల అధికారి ఎంపీవో కోటేష్, ఆధ్వర్యంలో ఉపఎన్నిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఉప సర్పంచ్ పదవి కోసం 12వ వార్డు మెంబర్ ఓర్సు సైదులు (కాంగ్రెస్)పేరును 11వ వార్డ్ మెంబర్ ఏర్పుల యాదయ్య ప్రతిపాదించ గా సర్పంచ్ కాటం వెంకటేశంతో పాటు 5 వార్డు మెంబర్ లు చేతులెత్తి మద్దతు తెలపడంతో ఉపసర్పంచ్ గా ఓర్సు సైదులు ఎన్నికైనట్లు ఎంపీఓ కోటేష్ ప్రకటించారు. అంతకు ముందు ఉప సర్పంచ్ పదవి కోసం గంట్ల కవిత(కాంగ్రెస్),మర్రి హరీష్ రెడ్డి బిఆర్ఎస్ మద్దతుతో పోటీ పడడంతో కొద్దిసేపు ఉత్కంఠ వాతావరణం నెలకొంది.మెజార్టీ కోరం మద్దతు లేకపోవడంతో ఇద్దరి ప్రతిపాదనలు వీగిపోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ సైదులును సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ గా తెల్లమేకల భవిత

ఖమ్మం మల్లేపల్లి గ్రామ ప్రజలు సమీప అభ్యర్థి పైన అత్యధిక మెజార్టీతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు నేను తెల్లమేకల భవిత రుణపడి ఉన్నాను. నేను గ్రామ వార్డ్ మెంబెర్స్ మరియు వివిధ పార్టీ రాజకీయ నాయకులు అందరం కలసి గ్రామము అభివృద్ధి బాటలో నడిపిస్తామని విన్నవించుకుంటున్నాను



## డిసెంబర్ 22 నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని డిసెంబర్ 22 వ తేదీ సోమవారం నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి నిత్య అన్నదాన ట్రస్ట్ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో పూజా కార్యక్రమం నిర్వహించిన

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామి నిత్య అన్నదాన సేవా ట్రస్ట్ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకొని అనంతరం శంకరానంద స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని శాలువాతో సత్కరించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మీ ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారని అన్నారు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు 13వ వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బానోతు కిరణ్ నాయక్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా విస్తృత సమావేశమును విజయవంతం చేద్దాం


### టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను

**చౌటుప్పల్.డిసెంబర్ 19. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో డిసెంబర్ 21న జరిగే జిల్లా విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జడ్పీ పి హెచ్ ఎస్ లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి కరపత్ర ఆవిష్కరణను గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అభ్యుదయ పోరాటాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయమైన వలిగొండ మండలంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను జయప్రదం చేయడంలో ప్రతి ఒక్కరూ ముఖ్యపాత్ర పోషించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, కార్పోరేటికరణ , సరళీకరణ ఆర్థిక విధానాల వలన పేద, మధ్యతరగతి వర్గాలకు కార్పొరేట్ విద్యపై ఉన్న భ్రమలు పతాక స్థాయికి చేరాయని అన్నారు. ఉద్యమాల ద్వారా తెచ్చుకున్న తెలంగాణలో కూడా ఉపాధ్యాయ సమస్యలు పేరుకుపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఓ.పి.ఎస్ ను రద్దుచేసి సిపిఎస్ ను పునరుద్ధరించాలని, ఎన్. ఈ.పి 2020 లో సమూలమైన మార్పులు చేయాలని,అందరికీ గుణాత్మక విద్య, సమానమైన విద్య, ప్రభుత్వ ఆధీనంలోనే అందించాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రతి పాఠశాలలో నెలకొల్పాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక గది, ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలని తెలిపారు. "ఉన్నత పాఠశాలలను మూసి వేయవద్దు- కొత్త పాఠశాలలు వద్దు" ఉన్నత పాఠశాలలోనే అన్ని ప్రమాణాలతో అభివృద్ధి చేసి విద్యార్థులకు అల్పాహారం వంటి అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గుణాత్మక విద్య అందే విధంగా కృషి చేయాలిని,సర్వీస్ రూల్స్ రూపకల్పన, 398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్, జూనియర్ లెక్చరర్స్,ఎంఈఓ, డిప్యూటీ ఇ ఓ పదోన్నతులు కల్పించుట, అన్ని పాఠశాలకు బోధ నేతర సిబ్బందిని నియమించుట, మెరుగైన పిఆర్సి సాధన, 2003 డీఎస్సీ వారికి ఓ.పి. ఎస్ అమలు



చేయుట, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం బడ్జెట్టు పెంచుట, పెండింగ్లో ఉన్న అన్ని డి ఏ లను చెల్లించుట,కేజీబీవీ లో పనిచేస్తున్న బోధన, బోధ నేతర సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇచ్చుట, సాదారణ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు వర్తింపజేయుట,సర్వీస్ రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం ఇచ్చుట, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇవ్వడం, పదోన్నతులు, ఐదు యాజమాన్యాల గురుకుల ఉపాధ్యాయులకు శాస్త్రీయమైన టైం టేబుల్,పారిటీ స్కేల్ సాధన, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు ఉచిత హెల్త్ కార్డు ద్వారా అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సౌకర్యం అందించడం, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు చెప్పకుండా వారి సేవలను బోధనకే పరిమితం చేయడం తదితర డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో అగ్రగామి సంఘంగా పని చేస్తుందని తెలిపారు.వలిగొండలో 2025 డిసెంబర్ 21న జరిగే జిల్లా విస్తృత సమావేశమును ఉపాధ్యాయులను చైతన్యపర్చుటకు విద్యా విషయక ఉపాధ్యాయ సంక్షేమం రూపకల్పన కావిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి వీ. నరేష్ , కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎండి కాజా, క్రీడా కన్వీనర్ మట్టయ్య, ఉపాధ్యాయులు శోభారాణి, బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్,ఉప సర్పంచ్ లకు మైనార్టీ సీనియర్ నాయకుడి ఆధ్వర్యంలో సన్మానం



**పిట్లం క్రైమ్ మిర్రర్:** నూతనంగా ఎన్నికైన పిట్లం సర్పంచ్ కుమ్మరి శేఖర్,ఉప సర్పంచ్ అవేజ్ లకు శుక్రవారం పిట్లం మండల మైనార్టీ సీనియర్ నాయకులు,వ్యవసాయ మార్కెట్ కమీటి డైరెక్టర్ శేక్ నజీర్ శాలువా,పూల మాలలు వేసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో మజీత్ కమీటి అధ్యక్షుడు యాదుల్, ఉపాధ్యక్షుడు రబ్బాని, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, కుమ్మరి రాములు, కుమ్మరి సాయిలు, కుమ్మరి యాదిగిరి, మోయిన్, నవీన్, ఇమ్రాన్, అజీమ్, అజ్మత్, జాకీర్, నసిర్, షైబాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9393446188

# అద్భుతమైన ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చేది యోగ

- డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని విజయవంతం చేయండి
- డిసెంబర్ 21న జిల్లా పరిషత్ లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు
- ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 19:** ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. డిసెంబర్ 21 సంవత్సరంలో అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృష్టికోణం మారుతుందన్నారు. డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు %-% మన అంతరంగంలోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే



ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో-కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులకు పాత సూర్యాపేట వాసి,ఎర్రపహాడు ప్రాథమిక పాఠశాల టీచర్ సామ సవేందర్ రెడ్డి శుక్రవారం 10వేల విలువైన స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎముకలు కొరికే తీవ్రమైన చలితో వణుకుతూ నిరంతరం ఆరోగ్యవంతమై సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న, గ్రామ పారిశుధ్య కార్మికులు సేవలు వెలకట్టలేనివని అన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయక సమాజ సేనకి పాటుపడుతున్నారని కొనియాడారు. సమాజంలోని నిరుపేదలు నిరాశ్రయులను తోడ్పాటు అందించడం మనసుకు సంతోషం కలిగిస్తుందని తెలిపారు. అనంతరం దాత సవేందర్ రెడ్డిని పంచాయతీ కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నకరికంటి శంబయ్య, గడ్డి రవి,మధు, కృపాకర్,మైదం జానయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధిపై తల్లులకు అవగాహన సదస్సు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అరుంధతి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్(పి మరియు జీ)ఆధ్వర్యంలో మదర్స్ వర్క్‌షాప్ మరియు పిల్లల అభివృద్ధికి సంబంధించిన మెటీరియల్ పంపిణి చెయ్యటం, న్యూట్రిషన్ పై తల్లులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రథమ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లలిత చిన్నపిల్లల సమగ్ర అభివృద్ధి ప్రధాన అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్‌లో ముఖ్యంగా సమగ్ర అభివృద్ధి లోని కృత్యాలు తల్లులతో చేయించి ఇంట్లో తమ పిల్లతో చేయించాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమానికి సీడీపీఓ పావని ముఖ్య అతిథిగా హాజరై ఇటువంటి కార్యక్రమాలు చెయ్యటం ద్వారా తల్లులకు కూడా అంగన్వాడీ సెంటర్స్ లో జరిగే కార్యక్రమలు గురించి తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ పావని, సూపర్వైజర్ అనురాధ, డాక్టర్ శ్వేత, కోఆర్డినేటర్ లలిత, మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, తల్లులు, ఆశా వర్కర్లు, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రోగ్రాం సిబ్బంది, పాల్గొన్నారు.

# మణికంఠుడు పూజలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్‌లో వంగేటి లక్ష్మారెడ్డి, ఒంగేటి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగేటి లక్ష్మారెడ్డి కుమారులు ఒంగేటి అశ్విన్ రెడ్డి, ఒంగేటి విశ్వన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో బాలాపూర్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజీ రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, తిమ్మని గిరేష్, అరవింద్ గౌడ్, మున్నా, పాండు, రితున్ రెడ్డి తదితరులతో పాటు పలువురు గురుస్వాములు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేంద్ర సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సత్కరించిన శ్రీరాములు అందెల

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లతో కలిసి మండల అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుని నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మరియు పాలకవర్గాన్ని శ్రీరాములు సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని చిట్టచివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లోను




ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గానుగుపేట అంజమ్మ, ఆకులమైలారం సర్పంచ్ నరేష్, బేగంపేట్ సర్పంచ్ జాపాల పూజా హరిబాబు, దాసర్లపల్లి సర్పంచ్ టేకుమట్ల బాలరాజు, ఆకులమైలారం ఉప సర్పంచ్ అచ్చన్న సురేష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

# హస్తం నాయకుల చే'యూత్..!!



- ఆర్థిక సహాయం చేసిన కటకం అశోక్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ యువ నాయకులు అండగా నిలుస్తున్నారు, శుక్రవారం ఉదయం పొట్లపల్లి మహేశ్వరీ %ఔ/శీ% “కీర్తి శేషులు” పొట్లపల్లి రాజయ్య కొడుకు కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా బాధపడుతున్నట్టు విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన అశోక్ నేను ఉన్న అంటూ వారి కుటుంబ సభ్యులను కలిసి రూ. 5000/- హాస్పిటల్ ఖర్చులకు ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. కుటుంబ సభ్యులు మనసు స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ యువకులు మరియు గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందచేయడం జరిగింది.

# గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా: బాబ్జి**

**కోదాడ డిసెంబర్ 19 క్రైమ్ మిర్రర్:** కోదాడ: మండల పరిధిలోని మంగళ తండా గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బి బాబ్జి గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలో ఉన్న సమస్యలన్నీ ప్రజలు పాలకవర్గంతో చర్చించి అభివృద్ధికి బాటలు వేస్తానని తెలిపారు డిసెంబర్ 22వ తారీకు జరిగే ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి హాజరవుతున్నారని పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు మంత్రి స్థానిక శాసన సభ్యురాలు నలమాల పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ప్రమాణ స్వీకారం రోజు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు



# ఆర్థిక సహాయం అందజేత



- అందజేసిన డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన పటం వెంకటయ్య అనారోగ్యంతో గురువారంమరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,వార్డు మెంబెర్స్ రేఖ మచ్చగిరి,వేముల అనిల్ కుమార్, గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్,కాంగ్రెస్ నాయకులు కొప్పుల బాలరాజు,బండారు నరసింహ రెడ్డి, దామెర అంజయ్య, పోలేపక నరసింహ, కసారబోయిన నరసింహ, రెబ్బాస్ నరేష్, పులగల్ల వెంకటయ్య, చిలకమర్రి శ్రీను, పిట్టల సుధాకర్, పందిరి సంపత్, కొప్పుల మధు, షరీఫ్, బోలుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ఇసుక తరలింపు

## మూడు లారీలను సీజ్ చేసిన టాస్క్‌ఫోర్స్

**కాకినాడ,(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను జిల్లా సాండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జరిగిన ఈ తనిఖీల వివరాలను టాస్క్ ఫోర్స్ ఎస్సై కే. ఆంజనేయులు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఇసుక ర్యాంపు నుండి బయలుదేరిన మూడు లారీలు, సీతానగరం మండలం రఘుదేవపురం ర్యాంపు మీదుగా వెళ్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు బొబ్బిల్లంక వద్ద అడ్డుకున్నారు. ఈ లారీలలో సుమారు 60 టన్నుల కంటే ఎక్కువ ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఇది తీవ్ర ఉల్లంఘన కావడంతో లారీలను అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 43, 49 ప్రకారం ఇసుక రవాణాలో కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇసుక తవ్వకాలు, నిల్వ, రవాణాపై స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తురది. రవాణా సమయంలో లారీ సామర్థ్యాన్ని బట్టి నిర్దేశరచిన పరిమితిలోనే లోడు ఉండాలి. అక్రమ రవాణా, నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు విధించాల్సిన జరిమానాలు, వాహనాల సీజింగ్, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక లోడు వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, అందుకే ఈ జీవోల ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నామని ఎస్సై స్పష్టం చేశారు. అనుమతించిన దానికంటే ఎక్కువ లోడుతో ప్రయాణించే వాహనాలపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు.

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం దారుణం

## కొత్త చట్టాలతో కార్మికుల హక్కులకు భంగం

## కేంద్రం తీరుపై మండిపడ్డ లెఫ్ట్ నేతలు




**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా అని అన్నారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయని సిపిఎం నేతలు మధు, గఫూర్‌లో వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. 2005లో ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి-జి ఆర్ఎఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారని మండిపడ్డారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలని నిలదీశారు. ఇదికాక బ్యాంకుల్లో తీసుకున్న మరో 10 లక్షల కోట్లు చెల్లించకుండా మొండి బకాయిలుగా మార్చి బ్యాంకులను దివాళా తీయించడాన్ని ఏమనాలన్నారు. ప్రభుత్వ రంగంలో బీమా కంపెనీలు ఉండడం వల్ల ప్రజల సొమ్ముకు, దేశ ఆర్థికవ్యవస్థకు భద్రత వుంటుందని 1956లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేశారు. అదే సంవత్సరం సెప్టెంబర్ 1న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ప్రభుత్వ రంగంలో ఏర్పడింది. 98 శాతం క్లెయిమ్‌లను సకాలంలో అమలు చేసి ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన బీమా కంపెనీగా ఎల్ఐసి అభివృద్ధి చెందింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.54.52 లక్షల కోట్ల విలువైన ఆస్తులు కలిగిఉంది. ఈ రంగాన్ని కబ్జా చేయాలని చాలా కాలంగా దేశ, విదేశీ బీమా కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ రంగంలో 50 శాతం లోపు మాత్రమే ప్రైవేట్ పెట్టుబడులు వుండాలనే నిబంధనను క్రమంగా సవరిస్తూ 74 శాతానికి పెంచారు. ఇప్పుడు ఏకంగా 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తూ మోడీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పాస్ చేసుకుంది. ఈ నిర్ణయం పాలసీదారుల వ్యక్తిగత గోప్యతకు, దేశ ఆర్థిక భద్రతకు అత్యంత ప్రమాదం అని వారు అభిప్రాయపడ్డారు.

# గాంధీ పేరును దేశప్రజల నుంచి వేరు చేసే కుట్ర చేస్తున్న బిజెపిః కె ఎల్ ఆర్

**దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై బీజేపీ కేంద్ర సర్కార్ కక్ష సాధింపు**

**సోనియా, రాహుల్ ను వేధిస్తున్న మోడీ సర్కార్ః కిచెన్న గారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించటం చరిత్రను కాలరాయటమేనని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి. ప్రతిపక్షాలు, ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా... చట్టసభ సభ్యుల హక్కులను కాలరాస్తూ... బిల్లుకు ఆమోదం తెలపటం బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని కె ఎల్ ఆర్ అన్నారు. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) పథకాన్ని బలవంతంగా దేశ ప్రజలు, ఉపాధి హామీ కూలీలపై రుద్దటమేనని కిచ్చెన్నగారు బీజేపీపై మండిపడ్డారు. జాతిపిత పేరును భారతీయుల మనసుల నుంచి వేరు చేసే కుట్రకు ఎన్ డి ఎ ప్రభుత్వం చేస్తుందని లక్ష్మారెడ్డి విమర్శించారు. గాంధీ కుటుంబంపై మోడీ కక్ష సాధింపు చేస్తున్నారన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై బీజేపీ కేంద్ర సర్కార్, మోడీ కక్ష సాధింపునకు నేషనల్ హెరాల్డ్ కేసే నిదర్శనమని కిచ్చెన్నగారు మండిపడ్డారు. సోనియాగాంధీజీ, రాహుల్ గాంధీజీలపై ఈడీ వేసిన ఛార్జిషీట్ ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసిందని... న్యాయస్థానంలో సత్యమే గెలిచిందని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ... రాజ్యాంగ సంస్థలను పావులుగా కేంద్ర సర్కార్ వాడుకుంటుందని కె ఎల్ ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నాడో నియోజకర్గ ప్రజలకు చెప్పాలి..

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్..**

**స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు..**

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నాడో తేల్చి చెప్పాలని నియోజకవర్గ ప్రజలతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి రుజువులు లేదంటూ స్పీకర్ తేల్చడంతో నియోజకవర్గ ప్రజల్లో మరింత అనుమానం మొదలయింది. శుక్రవారం మాజీ కౌన్సిలర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ కురుమ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేను నిలదీశారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...స్పీకర్ నిర్ణయంతో నియోజ కవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కాదని బహిర్గత మయిందన్నారు. మరి ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెప్పిన తీర్పుల స్ఫూర్తిని పట్టించుకోకుండా.. కేవలం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ ఒత్తిడికి తలొగ్గి స్పీకర్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యకరం.స్పీకర్ తీర్పును భారాస పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది"అని ఎస్.వెంకటేష్ కురుమ తెలిపారు. స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టులాంటిదని,స్వయంగా ఎమ్మెల్యే తాను నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారామని మీడియాకు తెలిపారని,అయినా స్పీకర్ మాత్రం పార్టీ మారలేదని చెప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.దమ్ముంటే కారు గుర్తు మీద గెలిచిన మీరు వెంటనే రాజీనామా చేసి,ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని డిమాండ్ చేశారు.తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను అనుకుంటే ఈనెల 21వ తేదీన కేసీఆర్ అధ్యక్షతన జరిగే సీఎల్పీ ప్లీనరీ సమావేశానికి గులాబీ కండువా కప్పుకొని హాజరుకావాలన్నారు. ఒకవేళ హాజరు కాకపోతే,ప్రజలు ఆయనను పార్టీలో ఉన్నారని ఎలా నమ్ముతారని వారు ప్రశ్నించారు. ఒకవేళ ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో లేనట్లయితే, వెంటనే తన పదవికి రాజీనామా చేసి మళ్ళీ ప్రజల తీర్పుకోరాలని డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చిన అధికారాన్ని గౌరవించాలని,లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని నీరుగార్చిందని..పార్టీ ఫిరాయింపుల చట్టం పనికిమాలిన చట్టం కాంగ్రెస్ పార్టీ చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ చంపేసిందని విమర్శించారు. సమావేశంలో నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, గంజి రాజు నేత, సూర్యం, పాల్గొన్నారు.....




# శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

## అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు

**నాగర్‌కర్నూలు,(క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

**చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు**



**న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్):** పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. ఉక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి-జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

# శబరిమల బంగారం మాయం కేసు

## ఇడి దర్యాప్తునకు కేసు అప్పగింత

**తిరువనంతపురం,(క్రైమ్ మిర్రర్):** శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం.



## కస్తూరి సత్తయ్యనర్సమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు, పుస్తకాల పంపిణి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. కస్తూరి సత్తయ్యనర్సమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూరి పవన్ సహకారంతో మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్లాంకెట్స్, పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ హజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుంటూ తమ లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడు ముందుంటామన్నారు. కస్తూరి సత్తయ్యనర్సమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, యాదయ్య, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జి.నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** జి.నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులకు ఇంధన సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేకమైన ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, రాజేష్‌లు హజరైయ్యారు. వారు మాట్లాడుతూ ఇంధన సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, విద్యుత్ ఆదా ప్రాముఖ్యత, భవిష్యత్తు తరాలకు ఇంధన వనరుల సంరక్షణ అవసరం వంటి అంశాలపై విద్యార్థులకు వివరిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు రమణారెడ్డి, గౌతమిలు హజరై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.

## విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందజేత**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫైనల్ పరీక్షల నేపథ్యంలో సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రముఖ అడ్వకేట్ సూర్య జెట్టిస్వయంగా అల్పాహారం ఏర్పాటు చేశారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 80 శాతం పైగా ఉత్తీర్ణత సాధించారని ఈ సంవత్సరం కూడా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న మొత్తం 242 మంది విద్యార్థులకు తమ సబ్జెక్టుల్లో మరింత పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కి హాల్ ఇన్ వన్ బుక్స్‌ను ప్రముఖ అడ్వకేట్ సూర్య జెట్టి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మణికొండ బీజేపీ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, మణికొండ మాజీ వార్డు సభ్యులు రాజేష్, నాయకులు గంగాధర్, సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పార్టీ వ్యతిరేకులపై బిఆర్ఎస్ కఠిన చర్యలు..!

**మేటిచందాపూర్‌లో ఇద్దరు నేతల సస్పెన్షన్‌తో, క్రమశిక్షణ రాజకీయాలకు తెరలేపిన పార్టీ**

**చెరుకు లింగం గౌడ్, అశోక్ గౌడ్ లను పార్టీ నుండి సస్పెండ్.**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం, భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)పార్టీ తన క్రమశిక్షణ వైఖరిని, కఠినంగా అమలు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మేటిచందాపూర్ గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్‌లను, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ స్పష్టమైన సంకేతాన్ని పంపింది. ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో, బిఆర్ఎస్ పార్టీ తరఫున ఏరుకొండ అబ్బయ్యను, మునుగోడు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. అయితే పార్టీ అభ్యర్థిని కాదని, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వ్యవహరించడం ద్వారా, అంతర్గతంగా పార్టీ బలహీనపడిందన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఈ చర్యలే చివరకు అభ్యర్థి ఓటమికి దారితీశాయన్న భావన, పార్టీ శ్రేణుల్లో బలంగా వ్యక్తమైంది. ఈ పరిణామాలు గ్రామస్థాయిలో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. పార్టీపరువు, క్రమశిక్షణ దెబ్బతిన్నాయని భావించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఈ నెల 16న జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో పార్టీ నిర్ణయాలను బేఖాతరు చేసిన వారిపై, కఠిన చర్యలు తీసుకోవాలంటూ విస్తృత చర్చ జరిగింది. పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించడం, కేవలం వ్యక్తిగత తప్పిదంకాదని, పార్టీ ఉనికికే ముప్పుగా మారుతుందన్న అభిప్రాయానికి సమావేశం చేరుకుంది. దీనితో ఇరువురిని పార్టీ నుంచి బహిష్కరించాలంటూ, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామస్థాయి తీర్మానాన్ని మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన అనంతరం, ఆయన ఈ వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణ కోణంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నియమాలు అందరికీ సమానమేనని, పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించడం అత్యంత తీవ్రమైన పార్టీ వ్యతిరేక చర్యగా భావిస్తామని స్పష్టం చేశారు. ఎంతటి పదవులు, హోదాలు ఉన్నా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే, చర్యలు తప్పవని ఆయన తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంతో చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్‌లను, బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయం గ్రామ రాజకీయాల్లో మాత్రమే కాకుండా, మర్రిగూడ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పార్టీ అంతర్గత విభేదాలకు తావులేకుండా, భవిష్యత్తు ఎన్నికలలో క్రమశిక్షణే, కీలక ఆయుధమన్న సంకేతాన్ని బిఆర్ఎస్ ఈ చర్య ద్వారా స్పష్టంగా పంపిందన్న విశ్లేషణ వినిపిస్తోంది. మొత్తంగా మేటిచందాపూర్ ఘటన, గ్రామస్థాయి ఎన్నికలైనా పార్టీ క్రమశిక్షణ విషయంలో, రాజీలేదన్న బిఆర్ఎస్ వైఖరికి ప్రతీకగా మారింది. ఇది రానున్న రోజుల్లో పార్టీ శ్రేణులకు హెచ్చరికగా, ప్రత్యర్థులకు రాజకీయ సందేశంగా నిలవనుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# హైదర్‌గూడ డివిజన్‌లో మహిళా రిజర్వేషన్ వస్తే పోటీలో ఉండాలని సౌజన్య, స్వాతిలకు ఫోన్

- ఆంధ్రప్రదేశ్ మంత్రులు దగ్గుపాటి పురందేశ్వరి, పరిటాల సునీత
- తమ పూర్తి మద్దతు ఉంటుందని బరిలో నిలిచేందుకు సిద్ధం కావాలని పిలుపు
- గంటపాటు ఫోన్‌లో సూచనలు, సలహాలు చేసిన మంత్రులు









**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన హైదర్‌గూడ డివిజన్‌లో మహిళా రిజర్వేషన్ వస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సౌజన్య, స్వాతిలకు ఆంధ్రప్రదేశ్ మంత్రులు దగ్గుపాటి పురందేశ్వరి, పరిటాల సునీతలు ఫోన్ కాల్ చేసి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వారు హైదర్‌గూడలో నివాసం ఉంటున్న సౌజన్య, స్వాతిలకు ఫోన్ చేసి పలు సూచనలు సలహాలు అందజేశారు. రాజకీయంలో ముందుకు వెళ్లాలని మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న ఓటర్లను ఏ విధంగా ఎడ్యూకేటెడ్ ఉన్న యువతీయువకులను ఏ విధంగా సంప్రదించాలి అనే అంశాలపై సూచనలు చేశారు. రాజకీయంలో మహిళలు ముందుకు వెళ్లాలని మా అండ ఎప్పటికి మీకు ఉంటుందని అదే విధంగా ప్రజల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలని దాదాపుగా గంట పాటుగా ఫోన్ సంభాషణ చేశారు. రాయలసీమ ప్రాంతం నుంచి మీ కుటుంబ సభ్యులు మమ్మల్ని కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న రాజకీయంలో మీ అండ అవసరమని వాళ్లకి సహకరించాలని స్వాతి కుటుంబ సభ్యులు పరిటాల సునీత, దగ్గుపాటి పురందేశ్వరితో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రులుతో కూడా చర్చించారన్నారు. అలాగే పురందేశ్వరి, పరిటాల సునీత మహిళలు కాబట్టి మావంతు సహాయంతో పాటు అవగాహన కూడా తెలుపుతామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కి గ్రేటర్ ఎన్నికల రాజకీయం హడావిడిగా మొదలైంది ఒక్కసారిగా పరిటాల సునీత, దగ్గుపాటి పురందేశ్వరి స్ఫూర్తితోనే రాజకీయంలో వస్తామని సౌజన్య, స్వాతి వాళ్ల అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. ఎస్సీ, జనరల్ వచ్చినా సరే కుటుంబ సభ్యులను బరిలో పెట్టే ముందుకు వెళ్లాలని తెలిపారు. ముందుగా ప్రజల్లో ఉండాలని అదే విధంగా ఎప్పుడు ప్రజలకి సహాయ సహకారంగా ముందుకు నడవాలని ప్రతి సమస్యపై కూడా స్పందించే విధంగా అందుబాటులో ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రులు తెలంగాణలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు, కేంద్ర మంత్రులు సహాయ సమకారాలు ఉండే విధంగా చూస్తామని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రభుత్వంలో ఉన్న మంత్రులుతో పాటు ఎమ్మెల్యేలు ఫోన్ సంప్రదింపులు చేస్తున్నారన్నారు. రాజకీయంలోకి మాకు అండగా మాతో ఫోన్ మాట్లాడినందుకు మాకు ధైర్యం నింపినందుకు మా ప్రత్యేక కృతజ్ఞలు తెలుపుతున్నామని సౌజన్య, స్వాతిలు తెలిపారు. పరిటాల సునీత, దగ్గుపాటి పురందేశ్వరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో మాకు మంచి భవిష్యత్తు ఉందని మీ అడుగుజాడల్లో నడుస్తూ మీ అండ మాకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని సౌజన్య, స్వాతిలు తెలిపారు.

# మానవ రహిత వ్యవసాయ సాధనలో జయశంకర్ వర్సిటీ తొలి అడుగు

**- అగ్రి రోబోటిక్స్ ల్యాబ్ ని ప్రారంభించిన ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**

**- 2030 నాటికి రైతు పొలాల్లోకి రానున్న రోబోలు - ఉపకులపతి అల్దాస్ జానయ్య**



**గండిపేట(క్రైం మిర్రర్):** ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో పిజేటిఏయూలో ఏర్పాటుచేసిన తొలిదశ అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలని ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, పిజేటిఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. భారతదేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో మొట్టమొదటిసారిగా ఇటువంటి అధునాతన అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలని పిజేటిఏయూ లోనే స్థాపించారు. ఈ ప్రయోగశాలని ప్రారంభిస్తూ ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిగా తన వంతు తోడ్పాటుగా విశ్వవిద్యాలయంలో ఇటువంటి అధునాతన ప్రయోగశాలని ప్రారంభించడం సంతోషకరమన్నారు. సుమారు ఏడాది క్రితం పిజేటిఏయూ ఉపకులపతి జానయ్య, నాటి డీన్ జెల్లా సత్యనారాయణతో కలిసి రోబోటిక్స్ ప్రయోగశాల ప్రతిపాదనను తన దృష్టికి తెచ్చారన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఈ ప్రయోగశాల చాలా తోడ్పాటు అందిస్తుందని భావించి ఎస్‌బీఐ ఫౌండేషన్ ద్వారా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న అగ్రి హబ్ కి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించినట్లు శ్రీనివాసులు శెట్టి వివరించారు. ఎస్‌బీఐ లావాదేవీలని డిజిటలీకరణ చేయడంలో తాను చురుకైన పాత్ర పోషించాననీ, నేడు ప్రతిరోజూ ఎస్‌బీఐ వినియోగదారులు సుమారు 23 కోట్ల యూపీఐ లావాదేవీలు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగం వైపు యువతని ఆకర్షించడానికి కృత్రిమ మేధస్సుతో కూడిన డ్రోన్లు, రోబోటిక్స్ వంటి ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానం చాలా తోడ్పాటు అవుతుందని ఆయనన్నారు. ఒక ఏడాదిలోనే ఈ ప్రయోగశాల ప్రతిపాదన కార్యరూపం దాల్చి మొదటి దశ అధునాతన ల్యాబ్ ని ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, ఎస్‌బీఐ ఫౌండేషన్ ప్రతినిధుల్ని చల్లా శ్రీనివాసులు శెట్టి అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి అల్దాస్ జానయ్య మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్, 2047 తెలంగాణ రైజింగ్ లక్ష్యసాధనలో వ్యవసాయ, గ్రామీణ రంగాలు కీలకపాత్ర పోషించనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం పైననే భవిష్యత్తు వ్యవసాయ రంగం ఆధారపడి ఉందని జానయ్య వివరించారు. ఆ దిశగా మానవరహిత వ్యవసాయ సాధనలో భాగంగా నేడు ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో అగ్రి రోబోటిక్స్ ల్యాబ్ (ఏఆర్ఐఎస్ఏ) ని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. 2030 – 35 నాటికి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల పొలాల్లో రోబోలు, డ్రోన్లు, మానవ రహిత ట్రాక్టర్లు, సెన్సార్ల వినియోగం విస్తృతం కానున్నాయని, ఈ లక్ష్య సాధనకు విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు చురుకుగా సాగుతున్నాయని అల్దాస్ జానయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీ హబ్ ఎండి డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, ఏఆర్ఐఎస్ఏ ల్యాబ్ ప్రాజెక్ట్ హెడ్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ, పిజేటిఏయూ అధికారులతో పాటు ఎస్‌బీఐ సీనియర్ అధికారులు ఎస్. రాధాకృష్ణన్ (సీజీఎం, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్), సంజయ్ ప్రకాష్ ఎస్‌బీఐ ఫౌండేషన్ ఎండి జగన్నాథ్ సాహూ ఎస్‌బీఐ ఫౌండేషన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, శాస్త్రవేత్తలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.